# పత్రికా ప్రకటన

తేది.06.02.2018.

## భార్యను పెట్రోల్ పోసి హత్య చేసిన కేసులో భర్త అరెస్ట్

మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో సున్నపు బట్టీల సెంటర్ సమీపంలో ది.27.01.2018న రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో వంజరపు లత (32) అనే వివాహిత హత్య కేసులో నిందితుడైన మృతురాలి భర్త వంజరపు భుజంగరావు (40)ను ది.06.02.2018న మాచవరం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి టైలరింగ్ పని చేసే వంజరపు భుజంగరావుకు సుమారు 16 సం॥ల క్రితం లత అనే మహిళతో (మృతురాలు)తో వివాహం జరిగింది. వీరికి ఇంటర్మీడియట్ చదువుతున్న కుమార్తె మరియు 7వ తరగతి చదువున్న కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం కుటుంబంతో భార్యాభర్తలు మొగల్‌రాజుపురంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. భుజంగరావు గాయత్రి నగర్‌లో టైలరింగ్ పనులు చేస్తుండగా, భార్య లత వి.ఎం.సి. కాలనీలో ఒక టైలరింగ్ షాపులో పని చేస్తుంది. లత పని చేసే టైలరింగ్ షాపులో పని చేస్తున్న తోటి పని వారితో చనువుగా మెలగడం గమనించిన భుజంగరావు తన భార్య లత వివాహేతర సంబంధాలు నెరపుతుందనే అనుమానం ప్రారంభమైంది. ఈ విషయంపై పలుమార్లు భార్యతో భుజంగరావు ఘర్షణ పడి ఆమెను కొట్టడం జరిగింది. ఈ నేపథ్యంలో భార్యపై అనుమానం తీవ్రరూపం దాల్చడంతో ఆమెను ఎలాగైనా హత్య చేసి అడ్డు తొలగించుకోవాలని భుజంగరావు నిర్ణయించుకున్నాడు.

హత్య పథకం అమల్లో భాగంగా ది.27.01.2018న బెంజర్‌సర్కిల్ సమీపంలో ఒక పెట్రోలు బంక్‌లో వాటర్ బాటిల్లో పెట్రోల్ కొనుగోలు చేసిన భుజంగరావు, పెట్రోల్ బాటిల్‌ను తాను పని చేసే ప్రదేశంలో ఉన్న చెత్త కుండీలో దాచాడు. సాయంత్రం సుమారు 6.30 గంటల సమయంలో పెట్రోల్ బాటిల్‌ను తీసుకుని తన భార్య పనిచేసే వి.ఎం.సి. కాలనీలో టైలరింగ్ షాపు వద్దకు వెళ్ళగా, అక్కడ తన భార్య కనబడలేదు. అనంతరం అక్కడి నుండి సున్నపుబట్టీల సెంటర్ సమీపంలో తన భార్య రాకకోసం కాపు కాసాడు. సుమారు రాత్రి 7.30 గంటల సమయంలో అటువైపుగా నడుచుకుంటూ వస్తున్న తన భార్య లతను గమనించిన భుజంగరావు, అమెకు అనుమానం రాకుండా వెనుకనుండి అనుసరించాడు. సున్నపుబట్టీల సెంటర్ వద్ద ఉన్న సమాదుల ప్రక్క రోడ్డుకు వచ్చే సరికి అకాస్మాత్తుగా నడిరోడ్డుపై తన భార్య లతపై సీసాలో ఉన్న పెట్రోల్ పోసి నిప్పంటించాడు. చుట్టు ప్రక్కల ఉన్న వారు మంటలను చూసి సంఘటనా ప్రదేశానికి రావడం గమనించిన భుజంగరావు వారికి అనుమానం రాకుండా నమ్మించేందుకు మంటలను ఆర్పేప్రయత్నం చేయడం జరిగింది. ఈ క్రమంలో భుజంగరావుకు స్వల్పంగా గాయపడ్డాడు. అనంతరం తీవ్రంగా గాయపడిన లతను చుట్టు ప్రక్కల స్థానికులు ప్రభుత్వ హాస్పటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ ది.4.1.18న మృతి చెందడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పూర్తిగా కాలిన గాయాలతో కొనఊపిరితో ఉన్న మృతురాలు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలం మరియు చుట్టు ప్రక్కల స్థానికులు అందించిన విశ్వసనీయమైన సమాచారాన్ని పరిగణలోకి తీసుకుని సమగ్రంగా దర్యాప్తు చేపట్టి, నిందితుడు భుజంగరావును ది.06.02.2017న మాచవరం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

--xx--